
www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 24 ఆగస్టు 2023
5
అన్నమయ్య



వైభవం..పట్టాభిరాముడి పట్టాభిషేకం



పట్టాభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు

వాల్మీకిపురం: వాల్మీకిపురం వెయ్యేళ్ల చరిత్ర కలిగిన శ్రీ పట్టాభిరామాలయంలో రెండు రోజులుగా పట్టాభిషేక మహెూత్సవాలను వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం సుప్రభాతసేవ మొదలై ఆలయంలో మూలవర్లకు అభిషేకం, అర్చన, తోమాలసేవలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగోత్సవ మూర్తులైన సీతారామలక్ష్మణులకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం ఆలయంలోని మండపాన్ని విశేష అలంకరణలతో వేదికను తీర్చి సీతాలక్ష్మణ సమేత పట్టాభిరాములను అధిష్టింపజేసి మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణలు, విశేష భక్తజనం నడుమ పట్టాభి రాముడికి కిరీట ధారణ గావించి, పట్టాభిషేక మహెూత్సవం కన్నులపండుగగా నిర్వహించారు. సాయంత్రం ఉంజల్ సేవ, రాత్రికి విశేషాలంకృతుడైన పట్టాభి రాముడిని గరుడ వాహనంపై పురవీధులలో విహరించారు. ఈ కార్యక్రమాలలో టిటిడి అధికారులు, ఆగమ పండితులు మణికంఠ భట్టార్, అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, సిబ్బంది నాగరాజ, భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం తగదు

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాలలో అభివృద్ధి పనులలో అధికారులు జాప్యం చేస్తే సహించేది లేదని జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం రాజంపేట ఆర్‌డిఓ కార్యాలయంలో రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేలు, నాయకుల సహకారంతో అధికారులు క్షేత్ర స్థాయిలో పెండింగ్ పనులు పరిశీలించి నాయకులు, అధికారులు సమన్వయంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కుంటి సాకులు చెప్పి పనులు జాప్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులపైన ప్రజల నుంచి ఫిర్యాదులు రాకూడదని సూచించారు. స్పందన, జగనన్నకు చెబుదాం వంటి కార్యక్రమాలలో వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు, నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు. జిల్లా స్థాయిలో నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి అధికారులు, నాయకులు కృషి చేయాలని తెలిపారు. ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గ పరిధిలో గడపగకు కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి ప్రజా వినతులను స్వీకరించడంలో విజయవంతం అయ్యారని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలు కూడా స్వీకరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చేస్తామని తెలియజేశారు. సమీక్షా సమావేశానికి ముందుగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కార్యాలయంలో పలువురు వైసిపి నాయకులు మంత్రి కాకానిని కలిసి పులమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి నియోజకవర్గ సమస్యలపై చర్చించి వినతి పత్రాలు అందజేశారు. సమీక్షా సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట, రైల్వేకోడూరు ఎమ్మెల్యేలు మేడా మల్లికార్జునరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, కలెక్టర్ గిరిష, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఆర్‌డిఓ రామకృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యల పరిష్కారానికి బైక్ యాత్ర

- ఎస్‌ఎఫ్‌ఐ కడప జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-కడప అర్బన్

జిల్లాలో విద్యారంగ అభివృద్ధి కోసం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 25 నుంచి 31 వరకు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "విద్యార్థి సంగ్రామ స్కూటర్ యాత్ర"ను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ కడప జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యాలయంలో "విద్యార్థి సంగ్రామ స్కూటర్ యాత్ర" కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ అభివృద్ధి కోసం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో ఉన్న 20 మండలాలలో దాదాపు 350 కిలోమీటర్ల పాటు స్కూటర్ యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ యాత్ర ఈనెల 25న ఒంటిమిట్టలో ప్రారంభమై భాకరపేట, సిద్ధవటం, అట్లూరు, బద్వేలు, పోరుమామిళ్ల, కలసపాడు, బి.మఠం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, ముద్దనూరు, పులివెందుల, వేంపల్లి, వైవీయూ మీదుగా 31న కడపకు చేరుకుని యాత్ర ముగుస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారం దిశగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. పూటకొక జీవోలు తీసుకువస్తు విద్యరంగాన్ని విఛిన్నం చేస్తున్నాయన్నారు. విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు పేనడింగ్‌లో పెట్టి వేధిస్తుందన్నారు. సంక్షేమ హాస్టల్స్‌ని ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోవడమే మానేసిందన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు 7 నెలలుగా మెస్, కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. జిల్లాలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించనున్న "విద్యార్థి సంగ్రామ స్కూటర్ యాత్ర"ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఉదయ్, మనోజ్, శేఖర్, చరణ్ పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న వాల్మీకి సంఘం నాయకులు

వాల్మీకులను ఎస్‌టిలుగా పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 72 సంవత్సరాలుగా వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయకుండా ప్రభుత్వాలు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నాయని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో దేశమంతా వాల్మీకులు ఎస్టీలు ఎస్సిలుగా ఉంటే ఏపీలో మాత్రం బీసీలుగా ఎందుకు చేర్చారని రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ వ్యవస్థాపకులు దిల్ బాగ్ టాంగ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం మదనపల్లికు రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ కమిటీ బృందం విచ్చేశారు. మదనపల్లి ప్రెస్క్లబ్లో వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వాల్మీకులపై ఎందుకు వివక్ష జరుగుతుందని, అంబేద్కర్ రాజ్యాంగం ఉల్లంఘనపై ప్రభుత్వ స్పందించాలన్నారు. ప్రభుత్వాలు స్పందించకుంటే ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని వారు హెచ్చరించారు. రాష్ట్రంలో మండల గ్రామస్థాయిలో వాల్మీకి బోయలను ఐక్యం చేసి, వాల్మీకి ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ పై ఉద్యమం చేస్తామన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా వాల్మీకుల జీవనశైలి మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణకై తాము అండగా ఉంటామని, దక్షిణాది రాష్ట్రాల పర్యటన అనంతరం ప్రణాళికను సిద్ధం చేసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. త్వరలో జాగో వాల్మీకి చలో ఢిల్లీ జంతర్ మంతర్ పిలుపునిచ్చారు. దేశమంతా ఒకే రాజ్యాంగం, ఒకే చట్టాలు ఉండగా ఒకే సామాజిక వర్గానికి చెందిన బోయ వాల్మీకుల రిజర్వేషన్లలో వ్యత్యాసం ప్రభుత్వాలు గుర్తించి వెంటనే ఎస్టీ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపైన తమ సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే రాష్ట్రపతికి, గవర్నర్‌కు వింత పత్రం ఇవ్వడం జరిగిందని, త్వరలోనే జిల్లా కలెక్టర్ల కు ఇవ్వడం జరుగుతుందన్నారు. వాల్మీకులందరూ కూడా ఐకమత్యంగా సమస్యల పైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ కమిటీ సభ్యులు బల్బీర్ సింగ్, అశోక్ మల్హోత్రా, ఆకాష్ రాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక నాయకులు గంపల గంగరాజు, వీరయ్య, వేణు, కావలి గంగులప్ప, పిల్లిల్ల రమేష్, ముని రామయ్య, నవీన్ సింగ్ పాల్గొన్నారు.

వైవీయూలో గిడుగు రామ్మూర్తి జయంతి

ప్రజాశక్తి-కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖలో గిడుగు రామ మూర్తి పంతులు జయంతి వారోత్సవాలు ప్రారంభించారు. ప్రభుత్వ సూచనల మేరకు ఈ నెల 23 నుంచి 29 వరకు తెలుగు భాషా సాహిత్యాలకు గిడుగు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ విద్యార్థుల్లో అవగాహన తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య జి.పార్వతి అన్నారు. విశ్వ విద్యాలయం విసి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రర్ ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య సూచనల మేరకు వ్యాస రచన, పద్య పఠనం, వక్త ృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తామని తెలిపారు. వ్యవహారిక భాషను పాఠ్య గ్రంథాల్లోకి తేవడానికి గిడుగు చేసిన సేవలను అధ్యాపకులు కొని యాడారు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘ సంస్కర్త, హేతువాది అయిన గిడుగు వారి సేవలకు గుర్తుగా ఈనెల 29న తెలుగు భాషా దినోత్సవం చేసుకుంటున్నామని గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలుగు శాఖ ఆచార్యులు పి.రమాదేవి, ఎన్.ఈశ్వరరెడ్డి, ఎంఎం.వినోదిని, పిహెచ్.డి,పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిర్యాదును మార్చడం చట్ట విరుద్ధం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె పట్టణంలో సంచలనం సృష్టించిన రుక్సానా హత్య కేసులో పోలీసుల తీరుపై అనుమానాలతోనే సిబిసిఐడికి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏదైనా కేసులో ఎఫ్ఐఆర్ ఒకసారి నమోదైన తర్వాత సవరణలు చేసుకోవచ్చు కానీ ఫిర్యాదును మార్చడం చట్ట విరుద్ధమన్నారు. రుక్సానా కేసులో ఒకే ఎఫ్ఐఆర్‌లో రెండు ఫిర్యాదులు, రెండు రకాల ముద్దాయిల జాబితా ఉన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మదనపల్లె పోలీసులు రాజకీయ ప్రలోభాలకు తలొగ్గి మొదట 15 మంది ముద్దాయిలుగా ఎఫ్ఐఆర్ 136/2023 ను ఆన్లైన్ చేసి, పిర్యాదు ను, ముద్దాయిలను మార్చిన విషయం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ మార్చడం వలన అసలైన దోషులు కూడా తప్పించుకునే ప్రమాదం ఉందని వివరించారు. ఎఫ్ఐఆర్ నమోదులోనే తప్పులు ఉన్నందున, ఒకే రకమైన ఎఫ్ఐఆర్ రెండుగా ఆన్‌లైన్‌లో పెట్టారని అందుకే సిబిసిఐడి విచారణ జరిపితే వాస్తవాలు బయటపడి, దోషులు ఎవరైనా తప్పించుకోలేరని తెలిపారు. రుక్సానా హత్య కేసును పలు మలుపులు పోలీసులే వారికి అనుకూలంగా తిప్పుకున్నారని, దీనివల్ల కేసు నీరుగారే అవకాశం ఉన్నందున సిబిసిఐడికి అప్పగించాలని డిమాండ్ చేశారు. పోలీసుల తప్పు లేకపోతే రెండు రకాల ఎఫ్ఐఆర్ ఎక్కడి నుండి వచ్చాయో డిఎస్పీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ నమోదులో జరిగిన అవకతవకలపై ఆంధ్రప్రదేశ్ డిజిపికి, కర్నూల్ డిఐజికి పిర్యాదు చేశామని, రుక్సానా హత్య కేసును సిబిసిఐడికి అప్పగించాలని హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

వక్ఫ్ ఆస్తుల అభివృద్ధికి చొరవ చూపండి

- రాష్ట్ర మైనార్టీ కమిషనర్‌కు ఎస్.ఎ.కరిముల్లా వినతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ కమిషనర్ ఇక్బాల్ అహ్మద్‌ను బుధవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలోఅన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మైనార్టీలకు మేలు జరుగుతోందన్నారు. జిల్లాలో నెలకొన్న పలు సమస్యలపైన మైనార్టీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సహకరించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులు అభివృద్ధికి, మౌలిక సదుపాయాలు కల్పనకు, సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కొరామన్నారు. రాష్ట్ర డైరెక్టర్లు ఎస్.హిదయతుల్లా, జితేంద్ర, జిత్‌సింగ్‌లు కలిసి అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లాను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారికి అయన ధన్యవాదాలు తెలిపారు.



కరీముల్లాను సన్మానిస్తున్న ఇక్బాల్ అహ్మద్

కరువు జిల్లాగా ప్రకటించాలి : సిపిఎం

ప్రజాశక్తి-ములకలచెరువు

సకాలంలో వర్షాలు పడక పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బురకాయలకోట, వేపూరికోట, దేవులచెరువు గ్రామాల్లో సాగు చేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో వర్షాలు రాక పంటలు సాగు చేయక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. సాగు చేసిన రైతుల పంటలు ఎండి నష్టపోయారని తెలిపారు. వర్షాలు సకాలంలో రాకపోవడంతో రైతులు సాగు చేయలేకపోయారని వివరించారు. అక్కడక్కడా సాగు చేసిన పంట కూడా జులై ఆగస్టు నెలలో వర్షాలు రాక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేరుశనగ ఊడలు దిగే సమయంలో వర్షం రాకపోవడంతో వేరుశనగ పంట పూర్తిగా దెబ్బతినిందన్నారు. ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా పెసర, ఉలవలు, సజ్జ, ఆముదం, జొన్న, అనుములు, కొర్రలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు నారాయణస్వామి, గోపాల్, నారాయణ, వెంకటరమణ, రవి, నరసింహులు, అంజి పాల్గొన్నారు.



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

నేటి నుంచి పిహెచ్‌సిల రేషనలైజేషన్

- 620 మంది ఉద్యోగులకు కౌన్సెలింగ్
- సీనియారిటీ, ఖాళీల గుర్తింపులో జాప్యం
- ఎంపిహెచ్‌ఎస్ మేల్ ఉద్యోగులే అత్యధికం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జోన్-4 పరిధిలోని పిహెచ్‌సిల బలోపేతానికి కసరత్తు ఊపందుకుంది. జిల్లాలోని ఆర్‌డి కార్యాలయ అధికారులు ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని ఉద్యోగుల సీనియారిటీ, ఖాళీల గుర్తింపు ప్రక్రియలో నిమగ్నమయ్యారు. కౌన్సెలింగ్‌కు ముందుగానే ఉద్యోగుల సీనియారిటీ, ఖాళీలను గుర్తించి జాబితాను వెల్లడించడంలో జాప్యం నెలకొందనే వాదనలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రజారోగ్యంపై దృష్టి సారించిన నేపథ్యంలో జోన్-4 పరిధిలో సుమారు 630 పిహెచ్‌సి పనితీరును మెరుగు పరచడంపై దృష్టి సారించింది. ప్రతి పిహెచ్‌సిలో 14 మంది వివిధ రకాల కేడర్ల అధికారులు ఉండాలనే ఉద్దేశంతో రేషనలైజేషన్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. ఇందులోభాగంగా 2020లో 143 జివోను తీసు కొచ్చింది. పిహెచ్‌సిల రేషనలైజేషన్ ప్రక్రియను అమలు చేయడానికి అవసరమైన ఆదేశాలు జారీ చేసింది. ఇందులోభాగంగా గురు, శుక్రవారాల్లో డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో 620 వైద్య ఆరో గ్యశాఖ ఉద్యోగుల ఖాళీలను గుర్తించింది. కౌన్సిలింగ్‌కు ముందు సీనియారిటీ, ఖాళీలను జాబితాను ప్రకటన చేయడంలో జాప్యం చేసి ఒదనే విమర్శలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ సదరు ఉద్యోగుల ఖాళీలకు కౌన్సెలింగ్ నిర్వహించడా నికి ఏర్పాట్లు చేసింది. ఇందులో అత్యధికంగా 242 ఎంపిహెచ్‌ఎస్ మేల్ పోస్టింగ్స్ అధిక సంఖ్యలో ఉండడం గమనార్హం. మిగిలిన వాటి లో 242 ఎంపిహెచ్‌ఎస్ ఫీ మేల్, 220 సిహెచ్‌ఓ, ఎంపిహెచ్ ఇఓ, 56 సిహెచ్‌ఎన్, హెల్త్ ఎడ్యుకేటర్ పోస్టులకు కౌన్సిలింగ్ చేయను న్నట్లు తెలిసింది.

రైతులకు మెరుగైన సేవలందించాలి

- వ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్ సుధాకర్

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

రైతులకు మెరుగైన సేవలు అందించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ సుధాకర్ అన్నారు. బుధవారం స్థానిక కెవికెను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కెవికె అందిస్తున్న సేవలను, సాంకేతిక కార్యక్రమాల పురోగతి గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ రెండో తేదీన పులివెందులలో వ్యవసాయ కళాశాలను ప్రారంభిస్తున్నట్టు తెలియజేశారు. ఇది కడప జిల్లా వాసులకు మంచి సువర్ణ అవకాశమని పేర్కొన్నారు. బిఎస్సీ హానర్స్, బిఎస్సీ కమ్యూనిటీ కోర్సులకు సంబంధించిన విద్యార్థులు రెండో విడత కౌన్సెలింగ్ కోసం సెప్టెంబర్ 2 సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కెవికె సమన్వయకర్త డాక్టర్ వీరయ్య, ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ మురళీకృష్ణ, వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి శ్రీనివాస ఆచారి, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

శ్రీభువన విద్యాలయంలో సంబరాలు

ప్రజాశక్తి-పీలేరు

చంద్రయాన్-3 విజయవంతమైన సందర్భంగా పీలేరులోని శ్రీభువన విద్యాలయంలో విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. బుధవారం స్థానిక చిత్తూరు రోడ్డులోని శ్రీభువన విద్యాలయంలో విద్యార్తులు సంస్థ కరస్పాండెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపల్ గుణలక్ష్మిల ఆధ్వర్యంలో పిల్లలు జాతీయ జెండాలను ఎగురవేస్తూ తమ హర్షం వ్యక్తం చేశారు. సాయంత్రం 6.04 గంటలకు చంద్రుడి దక్షిణ ధ్రువంపై రోవర్ అడుగుపెట్టిన మరుక్షణం విద్యార్థులు ఆనందంతో కేకలు పెడుతూ మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించే విధంగా భారత శాస్త్రవేత్తలు పనిచేసి, దేశ కీర్తి, ప్రతిష్టలను ప్రపంచ నలుమూలాలకు చాటారన్నారు. ఈ సంబరాల్లో విద్యాసంస్థ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కెఎస్‌ఆర్‌ఎంలో విదేశీ విద్యా విభాగం ప్రారంభం

కడప అర్బన్: ప్రతిభగల నిరుపేద విద్యార్థుల అభ్యున్నతికై, కళాశాలలో బిటెక్ అభ్యసిస్తున్న విద్యార్థులకు విదేశాలలో విద్య అభ్యసించే ఆశావహులకు విదేశీ విద్య విభాగాన్ని కెఎస్‌ఆర్‌ఎం కళా శాలలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి లాంఛనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. ఎస్. ఎస్. మూర్తి, ఐ ఎమ్ ఎఫ్ ఎస్ గెస్ట్ ఆఫ్ హానర్ మాళవిక నూకరాజు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, డీన్లు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి పురస్కారం ప్రదానం

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యా వ్యవస్థలో ప్రణాళిక బద్ధమైన బోధన, సిబ్బంది నిర్వహణలో మెరుగైన విధానాన్ని ప్రవేశపెట్టడానికి కృషి చేసి, వేల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి వారిని ప్రతిభావంతులైన విద్యార్థులుగా తీర్చిదిద్ది ఉన్నత స్థానాలలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డిని మారిషస్ దేశ అధ్యక్షుడు 2023 సంవత్సరానికి 'లీడర్షిప్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్' విభాగంలో 'ఎక్సలెన్స్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్' పురస్కారంతో ఘనంగా సత్కరించారు. మారిషస్ దేశ సెక్రటేరియట్లో బుధవారం జరిగిన ప్రత్యేకమైన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు పృధ్వీరాజ్ సింగ్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. 30 ఏళ్లుగా సాయిబాబా విద్యా సంస్థలను ఉన్నత విలువలతో నడుపుతూ, ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ కార్పొరేట్ సంస్థలకు దీటుగా సాయి బాబా విద్యా సంస్థలను నిలబెడుతున్నారు. ఈ సందర్భంగా మారిషస్ ప్రభుత్వానికి, ఇంటలిజెంట్ మైండ్ ట్రస్ట్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.



పురస్కారం అందుకుంటున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి



ఎస్‌పిని కలిసిన టిడిపి నాయకులు

అక్రమ కేసులు ఎత్తివేయాలి

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

తంబళ్లపల్లె, అంగళ్లు, పుంగనూరులో పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎస్పి గంగాధర్‌రావును కలిశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు తిరగకూడదని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు 50 మందిపైన కేసు నమోదు చేశారన్నారు. తాను అంగళ్లు పర్యటనలో లేకపోయినప్పటికీ తనపైన 307 సెక్షన్ కింద కేసు నమోదు చేయడం బాధాకరమన్నారు. తను ఆ సమయంలో ఈ జిల్లాలో రాష్ట్రంలో లేనని తెలిపారు. తనతో పాటు అనేకమంది టిడిపి నాయకులు కార్యకర్తలు పైన అక్రమ కేసులు పెట్టారన్నారు. రాష్ట్రంలో తిరిగే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు. తమ నాయకుడికి ప్రజల బ్రాహ్మరథం పడుతున్నారని దీనిని జీర్ణించుకోలేక వైసిపి నాయకులు పోలీ సులపై ఒత్తిడి తెచ్చి ఇలాంటి అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. దీనిపైన ఎస్పీ గంగాధరరావుకు వినతి పత్రం ఇచ్చామన్నారు. త్వరలో చిత్తూరు జిల్లా ఎస్పీని కూడా కలుస్తానని తెలిపారు. వైసిపి నాయకులు అరాచకాలను ప్రజలను గమనిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి ప్రజలు చెబుతారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజులు ఖాదర్‌బాషు, మాజీ మండల ఉపాధ్యక్షులు అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఎస్.ఖాదరవల్లి, టిడిపి నాయకులు కొట్టే చలపతి, శివారెడ్డి పాల్గొన్నారు.


హోరాహోరీగా ఫుట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె పట్టణం సమీపంలోని శానిటోరియంలో డాక్టర్ కేటీ జెసూడియన్, జీపీ అలెగ్జాండర్ మొమోరియల్ సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ అత్యంత రసవత్తరంగా సాగుతోందని ఎంపిపి రెడ్డెమ్మ, వెలుగు చంద్ర పేర్కొన్నారు. బుధవారం టోర్నీ నిర్వాహకులు ఆరోగ్యవరం ఫుట్‌బాల్ లవర్స్, జెపి.అలెగ్జాండర్ ఫ్యామిలీల ఆహ్వానం మేరకు ఆయన తిరుపతి-నాయుడుపేట జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను ప్రారంభించి, కాసేపు తిలకించారు. ఈ సందర్భంగా రెడ్డెమ్మ, వెలుగు చంద్ర మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ సౌత్ ఇండియా ఫుట్ బాల్ టోర్నమెంటులో ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి జట్లు పాల్గొంటున్నాయన్నారు. అన్ని జట్లు గెలుపు కోసం హోరాహోరీగా తలపడుతున్నాయన్నారు. ఈ నెల 27వ తేదీన జరిగే ఫైనల్ మ్యాచ్ ద్వారా విజేత ఎవరో తేలిపోతుందన్నారు. విజేతగా నిలిచిన జట్టుకు రూ.లక్ష, రన్నర్స్ జట్టుకి రూ.50 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.25 వేలు నగదుతోపాటు ట్రోఫీలను అందజేయడం విశేషమన్నారు. టోర్నీ నిర్వాహకులు ఆరోగ్యవరం ఫుట్ బాల్ లవర్స్, జె.పి.అలెగ్జాండర్ ఫ్యామిలీల అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏర్పాట్లు చేశారని కొనియాడారు. టోర్నీ నిర్వహణకు, క్రీడాకారులకు కావాల్సిన సదుపాయాలు, గ్రౌండ్ సౌకర్యం ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ వారు కల్పిస్తుండడం హర్షణీయమని కితాబునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెలుగు చంద్ర


ఎల్ఇడి టివిని ప్రభుత్వ వైద్యాధికారులకు అందిస్తున్న ఎంపిపి

పిహెచ్‌సికి ఎల్ఇడి టివి వితరణ

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అన్నమయ్య యువశక్తి సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు పునగాని గుణయాదవ్ తన తండ్రి కీ.శే.సుబ్బనరసింహులు జ్ఞాపకార్థం రూ.20వేలు విలువైన ఎల్ఇడి టివిని ఎంపిపి మేడ విజయభాస్కర్‌రెడ్డి చేతులమీదుగా ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డిలకు అందించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు అందించే వైద్య సేవల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి ఆస్పత్రిలో టివిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ మెంబర్ ఖలీఖాన్, హిమగిరినాథ్‌యాదవ్, ఆనంది, వేణు గోపాల్, నాగసుబ్బయ్య, పాల్గొన్నారు.

హరిత రాయబారులకు జీతాలు చెల్లించండి

ప్రజాశక్తి-రామాపురం


మాట్లాడుతున్న ఎంపిడిఒ హైదర్‌వలి

కలెక్టర్ ఆదేశాల మేరకు హరిత రాయబారులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను పంచాయతీ కార్యదర్శులు సర్పంచులతో సంప్రదించి జీతాలు చెల్లించాలని ఎంపిడిఒ హైదర్‌వలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని సచి వాలయ సిబ్బంది ఉదయం 10.30 నిమిషాలకు బయోమెట్రిక్ హాజరు వేయాలని లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్లు ప్రతి శుక్ర, శని వారాల్లో [illegible]. వెల్ఫేర్ అసిస్టెంట్లు పెండింగ్ ఉన్న వెల్ఫేర్ స్కీములు అన్నిటికీ ఇకపైన ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ఐసిడిఎస్ ప్రాజెక్టు మదనపల్లి పరిధిలోని నిమ్మనపల్లి మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టులను భర్తీ చేయటానికి నోటిఫికేషన్ను ప్రభుత్వం విడుదల చేసినట్లు సిడిపిఒ సుజాత తెలిపారు. స్థానిక అంగన్వాడీ సూపర్వైజర్ భాను లక్ష్మీదేవి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు నిమ్మనపల్లి పంచాయతీలోని దేవళంరచ్చపల్లి (బిసి-బి), మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు తవళం పంచాయతీలోని ఎఎపల్లి(ఎస్సి) కేటగిరికి చెందినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేయు అభ్యర్థులు 2003, జులై 1వ తేదీ నాటికి 21 ఏళ్ళు నిండి 35 ఏళ్ళ లోపు వయసు కలిగి ఉండాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండా లని స్థానికంగా ఉంటూ వివాహితులై ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు ఫారంను మదనపల్లి ఐసిడిఎస్ కార్యాలయంలో పొందవచ్చని తెలిపారు. ఈనెల 31న సాయంత్రం 5 గంటల లోపు మదన పల్లి ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను సమర్పించాలని తెలిపారు. **కలికిరి :** మండ లంలో ఇందిరమ్మ కాలనీ అంగన్వాడీ కార్యకర్త పోస్టు (ఎస్సి) రెడ్డివారిపల్లె అంగన్వాడీ కార్యకర్త పోస్టు(ఒసి), ఎర్రదొడ్డిపల్లె అంగన్వాడీ కార్యకర్త పోస్టు(ఒసి) ఇటుక్కు, తుమ్మలపేట అంగన్వాడీ కార్యకర్త పోస్టు(ఒసి) సహాయకురాలు బిసి-ఎ, టి.సండ్రవారిపల్లె అంగన్వాడీ కార్యకర్త పోస్టు ఒసి, కేటాయించినట్లు సిడి పిఒ ఎ. భారతి తెలిపారు. **రాజంపేట అర్బన్ :** రాజంపేట ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు సిడిపిఒ వై.సుజామణి పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్త(4), సహాయ కురాలు(4), మినీ అంగన్వాడీ కార్యకర్త (1) ఖాళీలు ఉన్నాయని అర్హులైన వారు ఈనెల 31వ తేదీ ఐదు గంటల లోపు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండా లని స్థానికంగా ఉంటూ వివాహితులై ఉండాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని అన్నారు.

'దేశ రాజధానికి మట్టి'

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించిన 'మేరీ మట్టి మేరీ దేశ్, ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామం నుంచి సేకరించిన మట్టిని దేశ రాజధాని ఢిల్లీకి చేర్చడానికి నెహ్రూ యువ కేంద్ర జాతీయ యువజన కార్యకర్తలు బుధవారం తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆజాదీకా అమృత మహోత్సవ్‌లో కార్యక్రమంలో భాగంగా 'నా భూమి నాదేశం, నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమాన్ని 15 రోజులపాటు ఘనంగా నిర్వహించి ప్రతి గ్రామంలో నుండి మట్టిని సేకరించినట్లు తెలిపారు. గ్రామాల నుంచి సేకరించిన మట్టి కలశాన్ని ఎంపిడిఒ కార్యాలయం నుంచి సేకరించి న్యూఢిల్లీలో కర్తవ్యపథ్ అమృత వాటికను నిర్మించడంలో భాగంగా జాతీయ యుద్ధస్మారక చిహ్నం వద్ద జరిగే కార్యక్రమానికి తీసుకపోనున్నట్లు తెలిపారు. ఎంపిడిఒ శేషగిరిరావు ఆదేశాల మేరకు కార్యాలయ సిబ్బంది నవాజ్, కిరణ్, రామచంద్ర, రెడ్డిప్రసాద్‌లు మట్టి కలశాన్ని నెహ్రూ యువ కేంద్ర యువజన కార్యకర్తలు కొమ్ము జగదీష్‌బాబు, ఎం.భాను ప్రకాష్, కే.విజయ్‌భాస్కర్‌లకు అందించారు.



నెహ్రూ యువకేంద్రం సభ్యులకు మట్టిని అందిస్తున్న ఎండిపిఒ కార్యాలయ సిబ్బంది

ఘనంగా 'ఆంధ్ర కేసరి' జయంతి

ప్రజాశక్తి-రాయచోటి

స్వాతంత్ర సమరయోధులు, ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శమూర్తి అని కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ అన్నారు.బుధవారం రాయచోటి కలెక్టరేట్ లో 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణ, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, జిల్లా పర్యటక శాఖ అధికారి నాగభూషణం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణ మాట్లాడుతూ నైతిక విలువలను ప్రాణంగా భావించే ఆయన జీవితం ఎందరికో ఆదర్శమని అన్నారు. నమ్మినదాన్ని ఆచరించడంలో, నైతికంగా వ్యవహరించడంలో ఆయనకు ఆయనే సాటని అన్నారు. ఆయన బాటలో అంతా నడవాలని పిలుపునిచ్చారు. జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప మాట్లాడుతూ నిబద్ధత, ధైర్యం, సమైక్యతకు నిదర్శనమన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు అన్నారు. అలాంటి మహనీయుల అడుగుజాడలో నడుచుకోవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

బి.కొత్తకోట : స్థానిక నగర పంచాయితీ కార్యాలయంలో బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ అకౌంట్స్ ఆఫీసర్ రమాదేవి మాట్లాడుతూ ఆంగ్లేయుల చెర నుంచి భారతదేశానికి విముక్తి కల్పించడానికి ఆయన ఉత్తేజపూరిత ప్రసంగాలు చేసి యువతలో స్ఫూర్తి నింపారన్నారు. ఓవైపు విద్యార్థులకు పాఠాలు చెబుతూనే,మరోవైపు తన ప్రసంగాలతో బ్రిటిష్ వారి వెన్నుల్లో వణుకు పుట్టించారన్నారు.బ్రిటిష్ వారి


రాయచోటి : ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎఒ బాలకృష్ణ

తూటాలకు ఎదురెళ్లిన మహావీరుడు అని ఆమె కొనియాడారు.స్వతంత్ర సంగ్రామంలో తనువంతు పాత్ర పోషించినందుకు టంగుటూరి ప్రకాశం పంతులకు ఆంధ్ర కేసరి అనే బిరుదు వరించిందన్నారు.మహనీయులను స్మరించుకోవాలని,టంగుటూరి ఆశయసాధన కోసం మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, మోహన ,తేజ ,రాంబాబు, శివ పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** బ్రిటిష్ పాలకుల తుపాకులకు గుండెచూపి కాల్చమని వారి గుండెల్లో నిలిచిపోయిన ఆంధ్రుడు, ఆంధ్రకేశరి దివంగత మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని స్థానిక విపిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉమా అమరేశ్వరి, అధ్యాపకులు ప్రసాద్, భాస్కర్, రమణ, కళావతి, జానిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి : ఎంపిపి



కలకడ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి శ్రీదేవి రవికుమార్

ప్రజాశక్తి-కలకడ

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ సంబంధిత అధికారులు ఆదేశించారు. బుధవారం మండల కేంద్రమైన కలగడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి శ్రీదేవి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలో వర్షాలు తక్కువ శాతంలో నమోదైన కారణంగా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బస్టాండ్ ఆవరణంలో మరుగుదొడ్లు, మూత్రశాలలు, లేకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని, వాటిని పరిష్కరించేందుకు ఆర్‌టిసి అధికారులు చర్యలు చేపట్టాలని సింగిల్ విండో చైర్మన్ వెంకటరమణారెడ్డి కోరారు. ప్రస్తుతం జగనన్న కాలనీలలో నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ కాలనీలలో పలు రకాల సమస్యలు తలెత్తుతున్నాయని తాగునీరు, విద్యుత్ సౌకర్యం, సిసి రోడ్లు మురికి నీటి కాలువలు ఏర్పరిచే కాలనీలలో మెరుగైన వసతులు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బాలయ్యగారిపల్లి సర్పంచ్ విశ్వనాథ నాయుడు పేర్కొన్నారు. అదేవిధంగా ఝరికోన ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా సక్రమంగా జరగలేదని సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. భూములు ఆన్‌లైన్ ద్వారా రైతుల భూములను ఆన్‌లైన్ చేసి సకాలంలో రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యల దృష్టితో సారించాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి రీసర్వే డిటి చంద్రశేఖర్, విఆర్‌ఒలు, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

కలికిరి : స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి వేంపల్లి నూర్జహాన్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చే విషయంలో ప్రతి ఒక్కరూ సమయస్ఫూర్తి పాటించి సమస్యల పరిష్కారం దిశగా పని చేయాలని మండల అధికారులకు సూచించారు. సభలో లేవనెత్తిన వివిధ రకాల సమస్యలపై అధికారుల స్పందించి త్వరితగతిన సమస్యలు పరిష్కారం దిశగా పోవాలని కోరారు. మండలంలో జరుగుతున్నటువంటి వివిధ అభివృద్ధి పథకాల పనులను త్వరితగతన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ముఖ్యంగా విద్యుత్, తాగునీటి సమస్యలకు తావు లేకుండా పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గుట్టపాలెం గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు అందుబాటులో లేరని సర్పంచ్ రెడ్డివారి వెంకటరెడ్డి తెలపగా వైద్య సిబ్బంది కచ్చితంగా హాజరుకావాలని గ్రామాలలో వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు. సమావేశానికి గైర్హాజరైన కొన్ని శాఖల అధికారులకు కచ్చితంగా రాబోయే సమావేశానికి హాజరుకావాలని కోరారు. సమావేశంలో ఎంపిడిఒ గంగయ్యాయాదవ్, తాసిల్దార్ భాగ్యలత, మండల ఆయా శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు, కార్యదర్శులు, పాల్గొన్నారు.


మద్దూరి సురేష్‌ను అభినందిస్తున్న ముక్కా సాయివికాస్‌రెడ్డి


జాతీయ క్రీడాకారుడిని ప్రోత్సహిస్తాం

ప్రజాశక్తి-పుల్లంపేట

జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన మద్దూరి సురేష్‌కు మరింత ప్రోత్సాహం అందిస్తామని ముక్కా సాయివికాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అనంతంపల్లి పంచాయతీ జానకిపురం గ్రామానికి చెందిన మద్దూరిసురేష్ మార్చి నెల 10, 11 తేదీలలో కాకినాడలోని ద్రోణ అకాడమీలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. తదుపరి పోటీలలో పాల్గొనడానికి తమ దగ్గర ఫెన్సింగ్ కిట్, నగదు లేనందువల్ల పోటీలలో పాల్గొనడం కష్టంగా ఉందని ముక్కా ఫౌండేషన్‌ని ఆశ్రయించాడు. తక్షణమే స్పందించిన ముక్కా సాయివికాస్‌రెడ్డి క్రీడాకారుడికి ధైర్యం చెప్పి, క్రీడలకు కావాల్సిన ఫెన్సింగ్ కిట్ తో పాటు ఆర్థికసాయం అందిస్తామని భరోసానిచ్చారు.

సింగిల్ విండో చైర్మన్‌గా వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి-కలకడ


వెంకటరమణారెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే

మండల కేంద్రమైన కలకడ సింగిల్‌విండో చైర్మన్ గా వెంకటరమణారెడ్డి బుధవారం ప్రమాణ స్వీకారచేశారు. ఎమ్మెల్యే చింతల రామ చంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమా వేశంలో ముడియం వారిపల్లికి చెందిన వెంకటరమణారెడ్డిని కలకడ సింగల్ విండో ఏడవ చైర్మన్‌గా ఎన్నుకోవడం జరిగిం దని తెలిపారు. గతంలో సింగల్‌విండో చైర్మన్‌గా కమ లాకర్‌రెడ్డి ఉన్నారని ప్రస్తుతం వైసిపి మండల కన్వీనర్‌గా బాధ్యతలు వహిస్తారని తెలిపారు. ఈ సంద ర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ రైతులకు అందు బాటులో ఉండి, రైతుల సమస్యలు పరిష్కరించడంలో ముందుం టానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవిరవికుమార్, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రవికుమార్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కమ లాకర్‌రెడ్డి, ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ ప్రదీప్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సమాజానికి కనువిప్పు'

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మానవ మృగంగా మారిన ఇద్దరు మహిళలు అతి కరాతకంగా హత్య చేసి 12 ఏళ్ల బాలికపై అత్యాచారా నికి పాల్పడడం గోవిందువారిపల్లెకు చెందిన మౌలాలికి ఉరిశిక్ష వేయడం సమాజానికి కనువింపు కలుగుతోం దని బాలల హక్కుల ఐక్య వేదిక కన్వీనర్ నరసింహులు తెలిపారు. చిత్తూరు ఎడిజె కోర్టు న్యాయమూర్తి రమేష్ కేసు పూర్వాపరాలు విచారించి ఉరిశిక్ష వేస్తూ తీర్పు చెప్పడంపై ప్రజల్లో కూడా న్యాయ వ్యవస్థపై అపార నమ్మకం కలిగిందన్నారు. చిన్నారులపై జరిగే ఆకృత్యాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. కఠినమైన శిక్షణ విధిస్తే ఇటువంటి దారుణ సంఘటనలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు.


పల్లెబాట కార్యక్రమంలో వైసిపి నాయకులు

పల్లెబాటలో సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లెబాట కార్యక్రమంలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్ తెలిపారు. బుధవారం అన్నగారిపల్లె, గంగిరెడ్డిపల్లె, పంచాయతీలలో పల్లెబాట నిర్వహించారు. ప్రతి పల్లెలోనూ ఇంటింటికి వెళ్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని అక్కడికక్కడే పరిష్కరించారు. సంక్షేమ పథకాలతో జరిగిన లబ్ధి కుటుంబాలలో మార్పు అంశాలపై ప్రజల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉదయ్‌కుమార్‌రెడ్డి(బాబురెడ్డి), తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ సురేంద్రనాథ్, సిడిపిఒ నాగవేణి, గంగాధర్, ఎపిఒ అంజనప్ప, నాయకులు రవినాయక్, తులసీనాయక్, కోటిరెడ్డి, శివారెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

పులివెందుల రూరల్ : బాలలను పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా నేరమని, యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హుస్సేన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ, పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ, రైట్స్ సంస్థ ఐజేయం (ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్) ఆధ్వర్యంలో గురు వారం వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక తని ఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా నియోజక వర్గంలోని ఇటుకల పరిశ్రమ, కంకర మిషన్ పరిశ్రమలో వెట్టిచాకిరి, బాల కార్మికుల వినియోగంపై తనిఖీలు చేశారు. అక్కడి కార్మికులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వేతనాలపై సమగ్రంగా విచారించారు. కార్మికుల భద్రతపై ఆరా తీశారు. ప్రతి కార్మికుడికి కనీస వేతనం, సేఫ్టీ మెజర్ తీసుకోవాలని పరిశ్రమ యజమానులకు సూచించారు. కార్యక్రమంలో రైడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఎస్ త్యాగరాజు, లేబర్ ఆఫీసర్ అల్లా బకాష్, డిప్యూటీ తహశీల్దార్ కరిముల్లా, లేబర్‌కార్యాలయ సిబ్బంది రామకృష్ణ, రైడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

సేవలందించడమే లక్ష్యం

ప్రొద్దుటూరు : మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సమాజంలో అవసరార్థులకు సేవలందించడమే లక్ష్యంగా పని చేస్తోందని ఫౌండేషన్ ఛైర్మెన్ లక్ష్మణ్ మోరె తెలిపారు. స్థానిక ఈశ్వర్ రెడ్డినగర్‌కు చెందిన కంభం సుబ్బరాయుడు అను అనాథ వృద్ధుడు బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. అంతిమ సంస్కారం చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఫౌండేషన్ ఛైర్మెన్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించి హిందూ శ్మశాన వాటికలో సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సవలందించడం ద్వారానే సమాజంలో మంచి పేరు సంపాదించవచ్చన్నారు. తమ ఆధ్వర్యంలో శ్రీఅమ్మ శరణాళయం నిర్వహించబడుతోందని, ఇక్కడ వృద్ధులు సేదదీరుతున్నారన్నారు. దాతలు సహకరించాలని ఆయన కోరారు.

రాయలసీమలో కరువుకు కారణం ఎవరు?

ప్రజాశక్తి- ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాయలసీమలో పంటల సాగు దాదాపు 10 ఏళ్ల కనిష్టానికి దిగజారి పోయిందని, ముఖ్యంగా వరి సాగు పడిపోయిందని దీనికి కారణం ఎవరో తేల్చి చెప్పాలని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ములపాకు ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కెసి కెనాల్‌కు ముఖ్యమైన గుండ్రేవుల ప్రాజెక్టును గానీ, రాజోలి, జొలదరాశి ప్రాజెక్టులు నిర్మించి ఉంటే ఈ దుస్థితి ఉండకపోయేదన్నారు. 2019కి ముందు జగన్ రెండేళ్లలో నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు. కేవలం శిలాఫ లకాలకు మాత్రమే పరిమితమన్నారు. ప్రత్యేక రాయలసీమ విషయంలో ఆలోచించి ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.


రికార్డులను పరిశీలిస్తున్న రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

ఉర్దూ భాషాభివృద్ధే లక్ష్యం
- రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్‌కలీమ్

ప్రజాశకి-కలికిరి

ఉర్దూ భాషాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ కలీం తెలిపారు. బుధవారం స్థానిక ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రం, గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఉర్దూ భాషాభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, ఇందులో భాగంగానే రాష్ట్ర ఉర్దూ అకాడమీతో స్కిల్ డెవల ప్మెంట్ కార్పొరేషన్‌తో ఎంఒయు కుదుర్చుకుందన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ, నైపుణ్య అభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత ఈ కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ప్రతి బ్యాచ్‌కు 30 మంది తగ్గకుండా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం పట్ల అలసత్వం వహించరాదని, ముఖ్యంగా సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో స్థానిక సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఖాన్ ఖలీల్ సాహెబ్ ,సిటిసి ఇన్‌ఛార్జి నాజియా, గ్రంథాలయాధికారి జావీద్ హుస్సేన్, షాజహాన్, ఉమర్ పాల్గొన్నారు.


పోలీసులకు అవగాహన కల్పిస్తున్న అల్లావలి

పోలీసులకు ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-గాలివీడు

ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో గాలివీ డు పోలిస్టేషన్‌లో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి.శివకుమార్, అంజి రెడ్డి, పోలీసు సిబ్బంది హాజర య్యారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ అల్లావలి మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధుల నియం త్రణ గురించి వివరించారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మహబూబ్‌బాషా, వాలంటీర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఖాదర్‌వలి

సమాఖ్య సంఘాలు బలోపేతమవ్వాలి

ప్రజాశక్తి-వీరబల్లి

సమాఖ్య సంఘాలు బలోపేతమవ్వాలని వైఎస్‌ఆర్ క్రాంతిపథం సహాయ ప్రాజెక్ట్ మేనేజర్ ఖాదర్‌వలి కోరారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందే మహిళల జీవనోపాధి కల్పనపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని సిబ్బందిని కోరారు. గ్రామ సమాఖ్యల సమావేశాలు సక్రమంగా జరిగేలా కృషి చేయాలన్నారు. రుణాల చెల్లింపులో పారదర్శకత ఉండాలని చెప్పారు. మహిళా రైతులకు సబ్సీడితో గడ్డికోత యంత్రాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు. పొదుపులు సంఘాలలో, గ్రామ సమాఖ్యలలో పెంచుకోవడం వల్ల రుణాలు అధిక మొత్తంలో పొందడానికి అవకాశముందని చెప్పారు. సమావేశాల్లో ఆర్థిక పరమైన లావాదేవీలు సభ్యులందరికీ తెలిపి తీర్మానాన్ని ఆమోదించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఉపాధ్యక్షురాలు ఆదిలక్షుమ్మ, కోశాధికారి లలిత, సిబ్బంది క్రిష్ణయ్య, వెంకటలక్ష్మి, శుభద్రమ్మ, నాగేంద్ర, రాజు, మేరీ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


మృతి చెందిన జింకను పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు

కుక్కల దాడిలో జింక మృతి

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలోని రామానాయునికోటలో ఓ జింకకు ముందు వైపున కుడి కాలు వేరుగా పడి ఉండి పూర్తిగా జింక మృతి చెందిన ఉండడంతో గ్రామంలో కలకలం రేపిన సంఘటన బుధవారం మండలంలో జరిగింది. చిరుతపులి సంచరించి చంపి ఉంటుందేమోనని గ్రామస్థులు ఆందోళన చెంది అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అయితే సంఘటన స్థలానికి ఆటవీశాఖ సెక్షన్ అధికారి మురళీమోహన్, బీట్ అధికారులు సుధాకర్, గోపాల్‌లు మృతి చెందిన జింకను పరిశీలించగా కుక్కల దాడిలో మృతి చెందినట్లు నిర్ధారించారు. రామానాయునికోట పరిసర పొలాల్లోని మేత కోసం వచ్చిన జింకను ఊర కుక్కలు వెంబడించి దాడి చేశాయని, ఈ దాడిలో తీవ్రంగా గాయ పడిన మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన జింకను కనుగొండ అటవీ ప్రాంతంలో ఖననం చేశారు.

గాయపడి చికిత్స పొందుతూ మరొకటి...

ములకలచెరువు : గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో గాయపడిన కృష్ణజింక మృతి చెందింది. అటవీశాఖ బీట్ అధికారులు సుధాకర్, గోపాల్ తెలిపిన వివరాల మేరకు...పిటిఎం మండలం, రంగసముద్రం సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో కృష్ణజింక తీవ్రంగా గాయపడింది. గాయపడిన కృష్ణజింకకు ములకలచెరువు పశువైద్యశాలలో చికిత్సలు అందించి అటవీశాఖ అధికారుల పర్యవేక్షణలో ఉంది. అయితే చికిత్స పొందిన జింక మృతి చెందడంతో కనుగొండ అటవీ ప్రాంతం ఖననం చేసినట్టు అడవి శాఖ అధికారులు తెలిపారు.

ఎంపిపి దాతృత్వం అభినందనీయం

వీరబల్లి : అంగన్వాడీ పిల్లలకు తన సొంత నిధులతో ప్లేట్లు, గ్లాసులు అందించి ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారని ఎంపిడిఒ మల్లేశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని ఈడుగాపల్లిలో రెండు అంగన్వాడీ కేంద్రాల్లో 35 మంది చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు, కప్పులు, పంపిణీ చేశారని చెప్పారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సరస్వతి, సర్పంచ్ నాగిరెడ్డి, కొండూరు సుబ్బరామరాజు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థులు, పాల్గొన్నారు.